క్లుప్తంగా

కుట్ర పూరితంగా ఫొటోల తొలగింపు


మాట్లాడుతున్న నాయకులు

సిరిసిల్లటౌన్: కుట్రపూరితంగానే ఢిల్లీలోని అసెంబ్లీలో బీ.ఆర్.అంబేడ్కర్, భగత్‌సింగ్ ఫొటోలను తొలగించారని, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు విమర్శించారు. శనివారం సిరిసిల్లలోని సీపీఐ కార్యాలయంలో ప్రజాసంఘాలు, పార్టీలకు సంబంధించిన రౌండ్ టేబుల్ సమావేశం టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. అంబేడ్కర్,. భగత్‌సింగ్ చిత్రపటాలు తొలగించడాన్ని నిరసనగా ఈనెల7న దామోదర సంజీవయ్య విగ్రహం నుంచి అంబేడ్కర్ వరకు నిరసన, నీటితో శుద్ధి చేసే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి, సోమ నాగరాజు, బుర్ర మల్లేశం, రవి, కొంపల్లి విజయ్, శంకర్, ఆనంద్, రాములు, బాలయ్య, బాలమల్లు, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు


మాట్లాడుతున్న తోట ఆగయ్య

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు తప్పడం లేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. శనివారం బాకురుపల్లి తండాలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ అంటేనే కరువు, కన్నీళ్లు అన్నారు. పంటలకు సరైన సమయానికి నీరు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతోందన్నారు. మండలంలోని దేవునిగుట్టతండా, బాకూర్‌పల్లె తండా, రాజన్నపేటలో వెంటనే నీరు విడుదల చేసి పంటలు కాపాడాలని ఆగయ్య కోరారు. సమావేశంలో నాయకులు లక్ష్మణ్‌రావు, వరుస కృష్ణహరి, గుండారపు కృష్ణారెడ్డి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

మాక్ పార్లమెంట్



వేములవాడరూరల్: వేములవాడ పరిధి శాత్రాజుపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే లో భాగంగా శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. 4వ వారం లీడర్‌షిప్ అండ్ కెరియర్ ఆపర్చునిటీస్ గర్ల్స్ ఆజ్ ఫ్యూచర్ లీడర్షిప్' అనే అంశంపై విద్యార్థులు మాక్ పార్లమెంట్ సెషన్స్ టు డెవలప్ లీడర్షిప్ స్కిల్స్‌లో భాగంగా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.లావణ్య, వైస్ ప్రిన్సిపాల్ సుమలత, సంధ్యారాణి, నిర్మల హృదయ, రజిని, సుజిత, సంగీత, సంధ్యారాణి, హరిప్రియ, సంకీర్తన, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన కార్యవర్గం

వేములవాడరూరల్: మండలంలోని మల్లారంలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్ల సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా సామ మహేందర్‌రెడ్డి, కోశాధికారిగా నల్ల రవీందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎల్లాల రేవంత్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, ఆదిరెడ్డి, రాజిరెడ్డి, భూపతిరెడ్డి ఎన్నికయ్యారు.

సమావేశం

వీర్నపల్లి : మండలంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శనివారం జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు రాచర్ల పార్థసారధి శర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులకు ఉద్యోగ భద్రత, హెల్త్‌కార్డులు ఇప్పించేలా తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో మండల అధ్యక్షుడు దేశాయ్ నాయక్, జిల్లా గౌరవాధ్యక్షుడు కొండమాచారి ప్రధాన కార్యదర్శి రమేశ్, కోశాధికారి వెంకటాచారి వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, ప్రచార కార్యదర్శి సీతారాములు, వెగ్గళం సంతోష్,కోడం వెంకటేశం, మురళి, ఉమాశంకర్, రాజేందర్ శర్మ, పల్లి ప్రశాంత్ శ్రీ పెరంబదూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆకట్టుకునేలా సెట్టింగ్స్

- వివిధ డిజైన్లలో పెళ్లి పందిళ్లు
- భారీ సెట్టింగులు, పూల డెకరేషన్లు
- డెకరేటర్లకు సీజనల్ ఉపాధి

సిరిసిల్లటౌన్: జీవిత భాగస్వామితో ఏడడుగులు నడిచి ఏకమయ్యే వేదిక పెళ్లి పందిరి. పెళ్లి తంతులో మొదటి ప్రాధాన్యత పందిరిదే. పెద్దలంతా హాజరై వధూవరులను ఆశీర్వదించే వేదికలైన పెళ్లిపందిర్లను పూలతో అలంకరించడం రివాజు. లేటెస్ట్ డిజైన్లలో రెడీమేడ్ పందిర్లు, షామియానాలు అందుబాటులోకి వచ్చాయి. ముచ్చట గొలుపుతున్న పెళ్లిపందిర్ల అలంకారంపై సండే స్పెషల్ స్టోరీ మీకోసం..

సండే స్పెషల్



రూ.లక్షలు వెచ్చించి పెళ్లిపందిళ్లు

సంప్రదాయ పద్ధతిలో పచ్చని పందిర్లకు ఉన్నంతలో పూలతో అలంకారం జరిపేవారు. అలాంటి పెళ్లిపందిర్లకే ఎక్కువగా ఆదరణ ఉండేది. కాలక్రమేణ సంపన్నుల ఆలోచనల్లో మార్పులతో పూలపందిరి, మరీ సంపన్నులైతే ముత్యాల పందిర్లను వినియోగిస్తున్నారు. ఇప్పుడు పెళ్లిళ్ల సీజన్‌లో సాధారణ వర్గాల నుంచి సంపన్నుల వరకు రెడీమేడ్ పూల పందిళ్లకే ఇష్టపడుతున్నారు. ఆర్థికస్థోమతను బట్టి పెళ్లిపందిర్లను ఆహుతులు మెచ్చేలా వేలాది రూపాయల నుంచి లక్షల్లో ఖర్చు పెడుతూ..పూలపందిర్లను వేయిస్తున్నారు. కస్టమర్ల డిమాండ్ మేరకు పూల డెకరేటర్స్, టెంట్ హౌజ్ నిర్వాహకులు, క్యాటరింగ్ పార్టీ లు పెళ్లిపందిర్లు, రిసెప్షన్‌లకు భారీ సెట్టింగులతో అలంకారం చేస్తున్నారు. భారీ సెట్టింగ్స్‌తో వేస్తున్న పెళ్లిపందిర్లు అన్నివర్గాల వారిని ఆకట్టుకుంటున్నాయి.

రెండువేల మంది ఉపాధి

ప్రస్తుత పెళ్లిళ్ల సీజన్‌లో పెళ్లిపందిర్లు వేయడంతో పాటు భోజనాలు, ఇంటి డెకరేషన్స్ అందించే మ్యారేజ్ పార్టీలకు క్రేజీ పెరిగింది. పెళ్లిపందిళ్లు, రిసెప్షన్ పార్టీలకు డెకరేషన్ చేసే పార్టీలకు ఉన్న డిమాండ్‌తో మంచి ఉపాధి పొందుతున్నారు. పెళ్లిల్లు, పార్టీలు, చిన్నచిన్న శుభకార్యాలకు ఎన్నో డిజైన్లలో పందిళ్లు కనువిందు చేస్తున్నాయి.. శుభకార్యాలకు డెకరేషన్ చేస్తూ సిరిసిల్లలో రెండువేల మంది ఉపాధి పొందుతున్నారు.

అందమైన డిజైన్లలో..

పెళ్లి పందిరికి ఉన్న డిమాండ్‌తో మ్యారేజ్ పార్టీస్ వేలాది డిజైన్లను అందిస్తున్నారు. ఇంట్లో శుభకార్యం ఏది జరిపినా పూలతో అలంకారం తప్పనిసరైంది. పెళ్లికి హాజరయ్యే అతిథులు, బంధువులను ఆకట్టుకోవాలని, తాము జరిపే శుభకార్యం పదికాలాల పాటు మరిచిపోకుండా ఉండాలన్న కాంక్షతో నిర్వాహకులు ఖర్చుకు వెనుకాడటం లేదు. కొందరు క్రియేటివ్ డెకరేటర్స్‌తో వివిధ డిజైన్లలో పందిళ్లు, షామియానాలు వేస్తున్నారు. భారీ సెట్టింగ్స్‌తో పెళ్లిల్లు, శుభకార్యాలు చేయడం నగరాలకే పరిమితం కాకుండా పట్టణాలకు విస్తరించింది. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో సైతం పెళ్లిపందిర్లు, రిసెప్షన్ సెట్టింగులు అందుబాటులో ఉన్నాయి. వీటిని విద్యుత్‌దీపాల వెలుగుల్లో, రంగురంగుల పూలు, పరదాలతో డెకరేషన్స్ వేస్తున్నారు.

రూ.50 వేలు మొదలుకొని



కస్టమర్లు కోరిన డిజైన్లలో పెళ్లిపందిళ్లు వేస్తాం. ఫ్లవర్ డెకరేషన్ బట్టి పెళ్లి పందిరికి రూ.50వేలు మొదలుకుని రూ.5లక్షల వరకు ధరలున్నాయి. సిరిసిల్లలో ఎక్కువగా పూల డెకరేషన్‌కు ప్రాధాన్యం ఉంది. ఆర్డర్లను బట్టి హైదరాబాద్ నుంచి పూలు తెప్పిస్తాం. ఆన్‌లైన్ డిజైన్ల సెట్టింగ్స్ కూడా వేయిస్తాం.

– ఏర్వ మల్లేశం, ఫ్లవర్ డెకరేటర్

సెట్టింగ్స్ సిద్ధం



ఫంక్షన్ ఏదైనా..పూలు, క్లాత్‌తో చేసే సెట్టింగ్స్‌ను కోరుకుంటున్నారు. అన్ని డిజైన్లలో పందిళ్లు, షామియానాలు వేస్తాం. ప్యాకేజీ బట్టి సెట్టింగ్స్ వేస్తాం. మావద్ద ఇరవైమంది వర్కర్లు పనిచేస్తారు. కస్టమర్లు కోరే అందమైన పెళ్లిపందిర్లు, షామియానాలు, రిసెప్షన్ సెట్టింగ్స్ సిద్ధంగా ఉంటాయి.

– జలీల్, సెట్టింగ్స్ కాంట్రాక్టర్

'బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్'


మాట్లాడుతున్న కంచర్ల రవిగౌడ్

సిరిసిల్లటౌన్: బీసీలను కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మోసం చేస్తున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ విమర్శించారు. శనివారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 2014లో చేపట్టిన సర్వేలో బీసీలు 52 శాతం ఉంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 45 శాతం ఎలా చేస్తారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా జరిగే జనగణలు బీసీ కులగలను చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అనిల్, తిరుపతి, సంపత్, నిఖిల్, లక్ష్మణ్, సంతోష్, రాజు తదితరులున్నారు.

జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు


డీఈవోకు ఫిర్యాదు చేస్తున్న రంజిత్

సిరిసిల్లటౌన్: అకాడమిక్ సంవత్సరం రాకున్నా..సిరిసిల్లలోని కార్పొరేట్ విద్యా సంస్థలు ముందస్తుగానే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించాయని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు అంగూరి రంజిత్ కోరారు. శనివారం జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేసి మాట్లాడారు. విద్యా సంవత్సరం ముగియకముందే తమ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, విద్యార్థులు ప్రవేశం పొందాలని పట్టణాల్లో,గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు ప్రవీణ్, జాషువా, నివాస్ పాల్గొన్నారు.

గల్ఫ్ మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ అండ

ముస్తాబాద్: గల్ఫ్‌లో మృతిచెందిన కార్మిక కుటుంబాలను ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి చెందిన గల్ఫ్ కార్మికులు మృతిచెందితే రూ.5లక్షల చొప్పున నష్ట పరిహారం ప్రకటించారన్నారు. ఇప్పటివరకు గల్ఫ్‌లో 113మంది కార్మికులు వివిధ కారణాలతో మృతిచెందారన్నారు. జిల్లాలో మృతిచెందిన ఎనిమిది కార్మిక కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున విడుదల చేశారన్నారు. సీఎం రేవంతరెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దు


మాట్లాడుతున్న మనోజ్ కుమార్

వీర్నపల్లి: ఈనెల 5నుంచి ఇంటర్ పరీక్షల జరగనుండగా విద్యార్థులను హాల్ టికెట్ విషయంలో ఇబ్బందులకు గురిచేయొద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపెల్లి మనోజ్ కుమార్ అన్నారు.శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రూట్లలో ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో రాబిన్సన్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు

కచ్రంలో సినారె

- సోషల్ మీడియాలో ఫొటో వైరల్


కచ్రంలో హన్మాజిపేటకు వెళ్తున్న సి.నారాయణరెడ్డి (ఫైల్)

వేములవాడ: జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి.నారాయణరెడ్డి స్వగ్రామం వేములవాడరూరల్ మండలం హన్మాజిపేటకు ఎడ్ల కచ్రంలో వెళ్తున్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దశాబ్దాల క్రితం ఆ ప్రాంతంలో బస్సులు నడిచేవి కాదు. ఆ సమయంలో సి.నారాయణరెడ్డి తన తండ్రి బండ్ల మల్లయ్యపటేల్ పంపించిన ఎడ్ల కచ్రంలో స్వగ్రామానికి వచ్చేవారని ఆ గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అనంతరకాలంలో సినారె మిత్రుడు ఒకప్పటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి బాగారెడ్డి ద్వారా నిధులు మంజూరు చేయించి తన స్వగ్రామానికి నక్కవాగుపై లోలెవల్ వంతెన నిర్మించడమే కాకుండా బస్సు సౌకర్యం కల్పించారంటూ గుర్తు చేసుకుంటున్నారు.

టెండర్లకు ఆహ్వానం

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయంలో శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల్లో వివిధ పనుల ఏర్పాట్ల గురించి వాటికి సంబంధించిన సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈవో మారుతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఆవరణలో తడకల పందిళ్లు, క్యూలైన్ ఏర్పాటు, విద్యుత్ అలంకరణ, మైక్‌సెట్స్, జనరేటర్, పూల అలంకరణ, జయంతి రోజు అన్నదానం, వంటలు తయారీ, ఆలయంలో రంగులు వేసేందుకు డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈనెల 8న ఉదయం 11.30 గంటలకు టెండర్ బాక్స్‌లో వేయాలన్నారు. అనంతరం 12 గంటలకు టెండర్‌దారుల సమక్షంలో బాక్సు విప్పనున్నట్లు తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న కదారి రాములు

తంగళ్లపల్లి: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు కోరారు. తంగళ్లపల్లి మండలంలోని బద్దెనపల్లి, నేరెళ్ల గ్రామాల్లో సుతారి సంఘాల సమావేశాలు నిర్వహించారు. రాములు మాట్లాడుతూ కార్మికులకు ఇసుక లేక పని దొరకడం లేదన్నారు. గాజుల పోశెట్టి, బాలయ్య, రవీందర్, వెంకటేశం, నరసింహ, మల్లేశం, దేవరాజు పాల్గొన్నారు.

' తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం సరికాదు'

వేములవాడ: ప్రభుత్వం మున్నూరులను అణిచివేస్తుందని, కాపులపై కక్షపూరితంగా వ్యవహరించడాన్ని మానుకోవాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. పట్టణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో రెడ్డిల కంటే ఎక్కువ బీసీలు ఉన్నారని, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడం ఏమిటన్నారు. హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

చర్యలు తీసుకోవాలి

కోనరావుపేట: వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ సర్పంచ్ కాకరకాయల మంజుల అన్నారు. మండలకేంద్రంలో శనివారం మాట్లాడుతూ పల్లిమక్తకు చెందిన లాస్య మృతి విషయంలో వేములవాడ ఏరియా ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ఆస్పత్రిలో సరైన వైద్యసేవలు అందించకపోగా కరీంనగర్‌కు వెళ్లాలని సూచించారని, అక్కడి నుంచి హైదరాబాద్ వెళ్లేసరికి ఆలస్యమైందని, ఆపరేషన్ చేసినా ప్రాణాలు దక్కలేదన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలనికోరారు. మాజీ ఎంపీపీ మ్యాకల రజిని, నేరెళ్ల జ్యోతి ఉన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట: మండలంలోని సింగారంకు చెందిన సంపంగి స్వామి(24) భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపంతో శనివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు. స్వామికి 8 నెలల క్రితం వివాహమైంది. అయితే ఇటీవల తన భర్త అదనపు వరకట్నం కోసం వేధిస్తున్నట్లు భార్య ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈక్రమంలో శనివారం భార్యతో పలుసార్లు ఫోన్‌లో మాట్లాడే ప్రయత్నం చేసినప్పటికీ ఆమె స్పందించలేదు. దీంతో మనస్థాపానికి గురై పురుగులమందు తాగాడు. స్థానిక గ్రామపంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న స్వామి గ్రామపంచాయతీలోనే నిల్వచేసిన గడ్డిమందును తీసుకెళ్లి తాగాడు. కుటుంబ సభ్యులు వెంటనే సిద్దిపేట ఏరియా ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి తల్లిదండ్రులు రాజు, లక్ష్మి ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో పుష్పార్చన

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి లోని ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. పూర్వాభద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కృష్ణమాచార్యులు, నీలేశ్, గుడి యజమానులు బొల్లు మల్లయ్య–పద్మ చేతుల మీదుగా కార్యక్రమం జరిగింది.

నేడు రథోత్సవం

ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవం ఆదివారం నిర్వహించనున్నారు. ఆంజనేయ స్వా మి దేవాలయంలో నూతనంగా రథానికి ప్రతిష్ఠ, హోమం, పంచామృతాభిషేకం నిర్వహించి ర థోత్సవం నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.



ముస్తాబాద్: పట్టణంలోని వెంకటేశ్వర వీధిలో మురుగుకాలువపై ఉన్న స్లాబ్ పగిలిపోయింది. ఇరువైపులా రహదారిపై వచ్చే వాహనచోదకులు ఇక్కడ ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో స్లాబ్ గుంతలు కనిపించక పలు వాహనాలు ఇక్కడ పడిపోయాయి. ప్రాణనష్టం జరగకముందే మురుగుకాల్వపై స్లాబ్‌ను మరమ్మతు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : రమేశ్, పంచాయతీ కార్యదర్శి, ముస్తాబాద్, సెల్:9866964956

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్


టోర్నీ గెలుచుకున్న అజయ్ టీం

సిరిసిల్లటౌన్: జిల్లాకేంద్రంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ శనివారంతో ముగిశాయి. జిల్లావ్యాప్తంగా 30 టీములు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో సిరిసిల్ల సీవోసీ, అజయ్– 11 టీం ఫైనల్ చేరుకున్నాయి. ఇరుజట్ల మధ్యపోటీ జరగగా విజేతగా అజయ్ 11, రన్నర్‌గా సీవోసీ టీమ్స్ నిలిచాయి. క్రికెట్ టోర్నమెంట్‌ను గడ్డం శివ, సాయి, డబ్బా నరేశ్ నిర్వహించారు. కార్యక్రమంలో లవన్, దార అశోక్, శ్రీనివాస్, సుభాష్, శ్రీధర్, వేణు గోపాల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులు ఐక్యంగా ఉండాలి


ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

తంగళ్లపల్లి: మండలంలోని పద్మనగర్ గ్రామపంచాయతీలో శనివారం రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సివిల్‌రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామస్తులు ఐక్యంగా ఉండాలన్నారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మండలపరిషత్ సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ, తహసీల్ జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, మాజీసర్పంచ్ ముదారి పోచయ్య, వీఆర్వో వెకంటేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత


సర్టిఫికెట్లు అందిస్తున్న ఉపాధ్యాయులు

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్ ఉన్నత పాఠశాలలో చేతిరాత (కాలిగ్రఫీ)లో శిక్షణ పొందిన విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లు అందించారు. పాఠశాలలో కొన్ని రోజులుగా విద్యార్థులు చేతిరాతపై శిక్షణ పొందుతున్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు షౌకొద్దీన్ మాట్లాడారు. కార్యక్రమంలో శిక్షకుడు కాంబోజి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియామకం

కోనరావుపేట: మండలంలోని బీజేవైఎం కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు మండల శాఖ అధ్యక్షుడు చల్ల జితేందర్‌రెడ్డి తెలిపారు. మండల ఉపాధ్యక్షుడిగా అన్నబోయిన అభిషేక్, ఊరడి మధుయాదవ్, మండల కార్యదర్శిగా పుల్కం ప్రశాంత్, ఐటీ సెల్ కోకన్వీనర్‌గా మొగిలిపాలెం మల్లేశంను నియమించినట్లు వివరించారు.

ఆలయంలో చోరీ

ముస్తాబాద్: ముస్తాబాద్‌లోని శ్రీమడేలేశ్వరస్వామి ఆలయంలో శనివారం చోరీ జరిగింది.వివరాల్లోకి వెళ్తే... ఉదయం ఆలయానికి వెళ్లిన భక్తులు తలుపులు, తాళాలు బద్దలు కొట్టి ఉండడం గమనించారు. ఆలయంలోని హుండీ, గంటలను ఎత్తుకెళ్లారని ఆలయ కమిటీ చైర్మన్ దేవేందర్ తెలిపారు. పది రోజుల క్రితమే విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు చేశామని, అంతలోనే చోరీ జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. హుండీలో రూ.5వేల వరక నగదు ఉండవచ్చని పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి విచారణ చేపట్టారు.

అధిక వడ్డీలకు అప్ప ఇచ్చిన వ్యక్తిపై కేసు

ఇల్లంతకుంట: అధిక వడ్డీలకు అప్పుఇచ్చిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. మండలంలోని రహీంఖాన్ పేటకు చెందిన గడ్డమీది వెంకటేశం అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్నాడన్న సమాచారం మేరకు ఇంటిపై రైడింగ్ చేయగా ప్రామిసరీ పత్రాలు, బాండ్ పేపర్స్ లభించాయని, వెంకటేశంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.


వేములవాడ రూరల్: అమరవీరుల చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


ఇల్లంతకుంట: నివాళి అర్పిస్తున్న నాయకులు

అమరులకు నివాళి

వేములవాడరూరల్/బోయినపల్లి/ఇల్లంతకుంట/కోనరావుపేట/ఎల్లారెడ్డిపేట/తంగళ్లపల్లి/వీర్నపల్లి/రుద్రంగి: సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. మాదిగ ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఇక్కడ ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

హాల్ టికెట్లు అందజేత

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శనివారం హాల్ టికెట్లు పంపిణీ చేసినట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నయాముద్దీన్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 102 మంది, ద్వితీయ సంవత్సరంలో 96 మంది విద్యార్థులకు, హాల్ టికెట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.